





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
శుక్రవారం | 13 మార్చి 2026
పేజీలు 8



కర్రల సాయంతో నడుస్తున్న కన్నడ భక్తులు

- వందలాది కిలోమీటర్ల పాదయాత్ర
- భ్రామరీకి వాయనం సమర్పించేందుకని..రోజుల తరబడి సాగుతున్న కన్నడీగులు
- మండుటెండలను లెక్కచేయని కన్నడ భక్తులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శ్రీ భ్రమరాంబ దేవిని కన్నడీగులుఇంటిఆడపడుచుగా కొలుస్తారు. ఉగాది మహోత్సవాల కల్లా శ్రీశైలానికి చేరుకుంటారు.వందలాది కిలోమీటర్లు నడిచి ఆమె సన్నిధికి చేరుకోని పుట్టింటి సారే (పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలు,పడి బియ్యం)సమర్పిస్తారు.

మిగతా 2లో

# ఆడపడుచు కోసం..



నల్లమల అడవుల గుండా పాదయాత్రగా వస్తున్న కన్నడీగులు

## అసంతృప్తితో ముగిసిన
# కెఎంసి కౌన్సిల్

- ఐదేళ్ల పాటు అభివృద్ధికి అవకాశం ఇవ్వకుండా చివర్లో తీర్మానాలు ఎందుకు ?
- ఎగ్జిబిషన్ మైదానం పిపిపికి తిరస్కరించిన కౌన్సిల్
- ఆ విధంగా దుకాణాలను లీజుకివ్వలేం?
- మేయర్ రామయ్య అధ్యక్షతన కెఎంసి చివరి కౌన్సిల్ సమావేశం





మాట్లాడుతున్న మేయర్ బి.వై.రామయ్య

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరపాలక సంస్థ పాలకవర్గం కౌన్సిల్ చివరి సమావేశం కార్పొరేటర్ల అసంతృప్తి మధ్య ముగిసింది. ఐదేళ్లు గడిచిపోయినా తమతమ వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేసుకోలేయాపోయామని, చివరి సమావేశంలో మాత్రం అభివృద్ధి పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఉపయోగం ఏమిటని? కార్పొరేటర్లు ప్రశ్నించారు.

మిగతా 2లో




కౌన్సిల్ సమవేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు,అధికారులు


# అమ్మవారి ఆలయంలో అద్భుతం

- కోసిగి శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీ దేవీ అమ్మవారి తిలకం పై సూర్యకిరణాలు దర్శనం
- గర్భగుడిలో అమ్మవారిని,గణపతిని,వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సూర్యకిరణాలు శుభపరిణామానికి నిదర్శనమంటున్న భక్తులు
- జన్మధన్యమైందంటున్న ఆర్యవైశ్య కులబాంధవులు

3లో



అమ్మవారిని దర్శించుకుంటున్న సూర్యకిరణాలు



గణపతి స్వామిపై సూర్య కిరణాలు



వెంకటేశ్వస్వామిపై తాకుతున్న సూర్య కిరణాలు

# మల్లన్న చెంతకు కన్నడీగుల పాదయాత్ర

- ఆడపడుచు భ్రమరాంబాదేవికి పల్లకీలో పసుపుకుంకుమలు
- నల్లమల గుండా కాలినడకన వేలాది కన్నడ భక్తజనం
- కొనసాగుతున్న 902 సంవత్సరాల పాదయాత్ర సాంప్రదాయం
- అటవీ మార్గంలో కన్నడీగులకు అడుగడుగునా సేవలు

2లో



కర్రల సహాయంతో నడుస్తున్న కన్నభక్తుడు , శ్రీశైలం పాదయాత్రగా వెళ్తున్న కన్నడ భక్తులు

## ఎండలు బాబోయ్..
# ఎండలు



ఎండ వేడిమికి తాళలేక అల్లాడుతున్న ప్రజలు



ఎండ దెబ్బకు తహశీల్దార్ కార్యాలయం వద్ద పరిస్థితి ఇది..

- భగభగమంటున్న భానుడు
- ఉదయం11దాటితే వీధులు నిర్మానుషం
- ఎండ వేడిమి తాళలేక బయటకు రావడానికి భయపడుతున్న ప్రజలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ఈ వేసవిలో పాల్గుణమాసంలోనే ఎండలు మెండుగా ఉంటే ఇక చైత్ర, వైశాఖ మాసంలో చెప్పనవసరం లేదు. గతవారం రోజులుగా ఎండలు మరింత తమ ప్రతాపాన్ని చూపుతున్నాయి.

మిగతా 2లో





ఉదయం 11 గంటలకే నిర్మానుష్యంగా మారిన రోడ్లు

# హోంగార్డులకు చెక్కులు అందజేత



**కర్నూలు క్రైమ్ మేజర్ న్యూస్ :** హోంగార్డ్స్ కాంట్రిబ్యూషన్, వెల్ఫేర్ ఫండ్ నుంచి మంజూరైన రూ.4,04,999 చెక్కులను ముగ్గురు హోంగార్డులకు ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ జిల్లాపోలీసు కార్యాలయంలో అందజేశారు. ఆదోని యూనిట్కు చెందిన సయ్యద్ హజరత్ మున్నాకు పదవీ విరమణ సందర్భంగా రూ.2 లక్షలు, మరణించిన మహిళా హోంగార్డు రాఘవేంద్రమ్మ కుమార్తె మౌనికకు రూ.2 లక్షలు, పత్తికొండయూనిట్కు చెందిన అయూబు మెడికల్ గ్రాంట్గా రూ.4,999 చెక్కును ఇచ్చారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**కృష్ణగిరి,మేజర్న్యూస్ :** మండల పరిధిలోని కోయిలకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష రసేందుకు ఉపయోగపడే ప్యాడ్లు, పెన్నులను చిట్యాల అక్షిత చారిటబుల్ ట్రస్టు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టి ఛైర్మెన్ యూ.రామాంజనేయులు, చిట్యాల గ్రామ నాయకులు బసవరాజు,ఎంఈఓ-2 మైకెల్,ఇంకా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ను కలిసిన ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని గురువారం కలిశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తాడేపల్లిలోని వైయస్ జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ ను మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి కలిశారు.

# నాణ్యమైన విత్తనోత్పత్తితోనే రైతుకు మేలు

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ సంచాలకులు డా. వై. సతీష్**
**-రుద్రవరం మండలంలో వరి పంటల పరిశీలన**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడమే ప్రధాన ధ్యేయంగా అధికారులు, ఉత్పత్తిదారులు పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ (ఏపీఎస్ఎస్సీఏ) సంచాలకులు డా.వై. సతీష్ సూచించారు. గురువారం ఆయన నంద్యాల జిల్లాలో పర్యటించారు. ముందుగా ప్రాంతీయ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.అనంతరం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రుద్రవరం మండలం చిన్నకంబాలూరు గ్రామంలో సాగవుతున్న వరి విత్తనోత్పత్తి క్షేత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నాణ్యతను తనిఖీ చేసి రైతులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. విత్తన నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్సీఏ జాయింట్ డైరెక్టర్లు సి.హెచ్. రాధిక, ఎం. విశ్వనాథ్, ఎ. లక్ష్మి ప్రసాద్, జిల్లా అధికారి ఇ. శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- మండల విద్యాశాఖ అధికారి మనోహర్ రెడ్డి**



ఎం.ఈ.ఒ మనోహర్ రెడ్డి

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** 16వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి కె. మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సెంటర్లో మొత్తం 179మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె. మనోహర్ రెడ్డి, డిపార్ట్మెంటల్ చీఫ్ ఆఫీసర్ రామచంద్రా రెడ్డి, డి.పి ఆఫీసర్ దుర్గా మల్లేశ్వరీ, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ పాల్గొన్నారు.

# నేడు మల్లెపల్లెకు ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ రాక

**వెల్దుర్తి, మేజర్న్యూస్:** మండల పరిధిలోని మల్లెపల్లె గ్రామానికి పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్య కేఈ.శ్యాంకుమార్ వస్తున్నట్లు గురువారం వ్యవసాయశాఖ అధికారి అక్బర్భాష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ తేది శుక్రవారం ఎమ్మెల్యే కేఈ.శ్యాంకుమార్ అన్నతాత సుఖీభవ, పిఎం కిసాన్ 3వ విడత నిధుల పంపిణీ కార్యక్రమానికి హజరౌతున్నట్లు తెలిపారు.ప్రతి రైతు కుటుంబానికి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కిందరూ.6వేలు రైతుల ఖాతాలలోజమచేయడం జరుగుతుందన్నారు.

# కూలీలు వలసలు పోకుండా ఉపాధి పనులు కల్పిస్తున్నాం



కాలువ పూడికి తీత పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో మణిమంజరి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామాల్లోని రైతులు, కూలీలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు గాను ఉపాధి పథకం ద్వార గ్రామాలలో ఉపాధి పనులు కల్పిస్తున్నామని ఎంపీడీవో మణిమంజరి, డిప్యూటీ ఎం పీడీవో అనంతశయన అన్నారు. గురువారం గోనెగండ్ల శివార్లలో జరుగుతున్న ఉపాధి పనులను ఉపాధి సిబ్బంది, ఎంపీడీవో మణిమంజరి పరిశీలించారు. గతకొన్ని రోజులుగా కాలవ పూడిక తీత, కుంటల పూడిక తీత పనులు జరుగుతున్నాయి వాటిని పరిశీలించి ఈ పనులకు రోజుకు ఎంతమంది కూలీలుహజరవుతున్నారనిసిబ్బందిని అడిగి తెలుసుక ఉన్నారు.రికార్డులను, మస్టర్లను పరిశీలించారు. మట్లాడుతూ గ్రామాలలో చేపడుతున్న పనులకు ఉపాధి కూలీలు హజరవ్వాలని కోరారు. మండల వ్యాప్తంగా 25వేల మంది కూలీలు ఉన్నారు. అయితే మండలంలోని పలు గ్రామాలలో గురువారం 712 మంది కూలీలు మాత్రమే ఉపాధి పనులకు హజరయ్యారని మండల కేంద్రమైన గోనెగండ్లలో కేవలం 71 మంది కూలీలు హజరయ్యారని తెలిపారు. వలసల నివారణ కోసం ప్రతి గ్రామంలో ఉపాధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రతి కూలీ బ్యాంక్ అకౌంట్ బుక్కుకు ఆధార్కార్డు, జాబ్ కార్డు లింక్ చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రతి ఉపాధి కూలీకి గిట్టు కూలీ పడేలా పని చేయాలని సూచించారు. రైతులు పంట్ల తోటల పట్ల ఆసక్తిచూపాలని మామిడి, మునగ తదితర పంటలు సాగు చేసుకోవాలని కోరారు. గతంలో దానిమ్మ పంటను సాగు చేసిన రైతు పొలం దగ్గరకు వెళ్లి పంటను పరిశీలించారు. ఈసీ టీఏ, ఎస్ఏ పాల్గొన్నారు.

# ఈ నెల 15న ఘంటసాల గాన కచేరి - బి.సి రాజారెడ్డి

**- ముఖ్య అతిథిగా అభినవ ఘంటసాల డి.ఎ మిత్ర**



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని బి.సి గుర్రెడ్డి కాలనీ యందు ఈ నెల 15వ తేదీన ఘంటసాల గానకచేరి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఘంటసాల గానకచేరి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారంనాడు బి.సి రాజారెడ్డి విడుదల చేశారు. 15వ తేదీ ఆదివారం సాయంత్రం 6గంటలకు బి.సి గుర్రెడ్డి కాలనీలో ప్రియదర్శిణీ స్కూల్ ఎదురుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ముఖ్యంగా స్త్రీలకు ప్రత్యేక స్థలం కేటాయించామన్నారు. అభినవ ఘంటసాలగా గుర్తింపు పొందిన లండన్ స్పిరిట్ ఆఫ్ ఘంటసాల అవార్డు పొందిన సుప్రసిద్ధ సినీ గాయకులు డి.ఎ మిత్ర బృందం హైదరాబాద్ వారిచే గానకచేరి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రముఖ గాయని జ్యోతి ప్రముఖ గాయకుడు హబీబ్ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. అరుణ భారతి సభ్యులు బొబ్బల మహేశ్వర రెడ్డి, బలరామయ్య, జ్యోతిష్యం వెంకటరాముడు, భరతుడు, చంద్రమౌళీశ్వర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పి.ఎన్.ఆర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో జాప్యం ఎందుకు..?

**-సమస్యలను పరిష్కరించిన డిప్యూటి ఎంపిడిఓ పై ప్రజాప్రతినిధులు అగ్రహం**
**-ఎంపిపి.. ఎంపిటిసిల మధ్య వాగ్వివాదం**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పెద్దకడుబూరు గ్రామంలో పర్యటన చేసినప్పుడు ఒకటవ వార్డులోని నెలకొన్న తాగునీరు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు పారిశుధ్యం వంటి సమస్యలపై కాలని వాసులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరికు ఫిర్యాదు చేయగా అందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే కాలనీ వాసులకుమౌళిక వసతులు కల్పించాలని సంబందిత ఎంపిడిఓ. డిప్యూటీ ఎంపీడీవో. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్. పంచాయతీ అభివృద్ధి అధికారిని ఆదేశించిన అయినా అధికారులు. ప్రజలకు సరియైన వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఎంపిపి శ్రీవిద్య,అలాగే హనుమాపురం ఎంపిటిసి సభ్యురాలు మాజీ ఎంపిపి నరవశశిరేఖ. కల్లుకుంట గ్రామ సర్పంచ్ డాక్టర్ ఇస్మాయేలు. దొడ్డిమేకల గ్రామం సర్పంచ్ చంద్ర శేఖర్ తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ సమావేశం ఎంపిడిఓ ప్రబావతిదేవి అధ్వర్యంలో ఎంపిపి శ్రీ విద్య అధ్యక్షతన జరిగింది. ముందుగా ఎంపిడిఓ ప్రబావతిదేవి సభ్యులకు జెండాను చదివుతుండగా బాపులదొడ్డిలో ఓ. హెచ్ ఆర్ .ట్యాంక్ నిర్మించాలని సర్పంచ్ చిన్న మహదేవ్. గంగులపాడు గ్రామంలో నీటి సమస్య ఉందని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు ఆర్ డబ్ల్యూ ఎస్ ఎఈ. దృష్టికి తీసుకెళ్లిగా ఎఈ సాయికుమార్ మాట్లాడుతూ మండలం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అందువల్ల తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వానికి రూ30కోట్లతో ప్రతి పాధనలు పంపించడం జరిగిందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో గ్రామల్లోపారిశుధ్యం పనులు చేపట్టమని సర్పంచ్ ల మీద వత్తిడి తెస్తున్నాడని పారిశుధ్యం పనులు చేపట్టిన తమకు బిల్లులు చేయడం లేదని కల్లుకుంట గ్రామ సర్పంచ్ డాక్టర్ ఇస్మాయేలు డిప్యూటీ ఎంపీడీవో పై ఒకింత అగ్రహం వ్యక్తం చేశారు. అధేవిధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పై ఈ సి ఖాదర్ భాషా మాట్లాడుతుండగ హనుమా పురం ఎంపిటిసి సభ్యురాలు నరవశశిరేఖ జోక్యం కలుగు చేసుకొని ఉపాదిహామీపథకం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తేపనుల్లో నాణ్యత లేకుండా లక్షలు రూపాయలు అధికారులు దుర్వినియోగం చేస్తున్నారని అమె ఆరోపించారు. అంతేకాకుండా తెలుగు దేశం ప్రభుత్వంలో ఎన్నోసంక్మ పథకాలు అమలు చేస్తోందన్నారు. దీంతో ఎంపిపి శ్రీ విద్య జోక్యం చేసుకొని ప్రతి సారి మా ప్రభుత్వం మా ప్రభుత్వం అనడం సరియైనది కాదని సమావేశం పూర్తి అయిన తరువాత మాట్లాడండి. మాటమాటకి లేచి అధికారులను ఇబ్బంది పెట్టడం సరియైనది కాదు ఏమి మాట్లాడాలన్న అధ్యక్షురాలు పర్మిషన్ తీసుకొని మాట్లా డలంటూచెప్పడంతో ఇరువురి మద్య అరగంట సేపు వాగ్వివాదానికి దిగారు. దీంతో పలువురు జోక్యం చేసుకొని ఇరివురికి సర్ది చెప్పుడంతో ఇరువురు సభ్యులు మిన్నకుండాపోయారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి నాగారాజారావు. ఎంపిడిఓ ప్రబావతిదేవి. డిప్యూటీ ఎంపీడీవోజయరాముడు. మండల తహాశీల్దార్ గీత ప్రియదర్శిని. ఆర్ డబ్ల్యూ ఎస్ ఎఈ. సాయి కుమార్. వెలుగు ఎఓ శ్రీనివాసులు లు వైద్యాదికారిణి డాక్టర్ ఫిర్దోస్. కెజియా. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు. పంచాయతీ సర్పంచ్ లు. పంచాయతీ అభివృద్ధి అధికారులు. ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో అద్భుతం

**కోసిగి మేజర్ న్యూస్:** సూర్యభగవానుడు ఉదయాన్నే అందరూ దర్శించుకోవడం జరుగుతుంది. అవే సూర్యకిరణాలు కోసిగిలోని వెలసిన శ్రీవాసవికన్యకపరమేశ్వరిదేవి ఆలయంలో ఉన్న అమ్మవారి పై మొదటగా తిలకంపై పడి దర్శించుకోవడం జరుగుతుందని ఆర్యవైశ్య కులబాంధవులు సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు. కోసిగిలో ఊరువాకిలి సమీపంలో శ్రీవాసవికన్యకపరమేశ్వరి దేవీ ఆలయంను ఆర్యవైశ్యుల కులబాంధవుల ఆధ్వర్యంలో నూతన దేవాలయంను చేపట్టి ప్రారంభించారు. ప్రతిరోజు సూర్యకిరణాలు ఉదయం మొదటగా ఆలయానికి 10అగుల దూరంలో చిన్న తలపులవరకు మాత్రమే సూర్యకిరణాలు పడుతుండేవన్నారు. కాని మూడురోజులుగా ఉదయం 6:40గంటల నుండి 6:50గంటల వరకు సూర్యకిరణాలు ఆలయంలోని గర్భగుడివరకు ప్రవేశించాయి. అలాగే మంగళవారం ఉదయం అమ్మవారి పాదాల వరకు, బుధవారం ఉదయం అమ్మవారి నాభివరకు గురువారం అమ్మవారి తిలకం వరకు సూర్యకిరణాలు పడడం చూసి మా జన్మ ధన్యమైందని ఇలాంటి అపూర్వమైన దర్శనం మేము కళ్ళారా చూడడం సంతోకరమన్నారు. ఇలాంటి సంఘటనలు శుభపరిణామాలకు సూచికలని గ్రామానికి మంచి జరుగుతుందని భక్తులు నమ్ముతున్నారన్నారు. అలాగే అమ్మవారితో పాటు గణపతి, శ్రీవెంకటేశ్వరామి విగ్రహాలకు కూడా స్యూరకిరణాలుతాకి దర్శనం బాగ్యం కనిపిస్తుందని భక్తులు తెలిపారు.

## గోనెగండ్లలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీపీ. మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జిల్లా వైసీపీ నాయకుడు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంను ఆ పార్టీ నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ ప్రాంగణం నందు ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంకు వైసీపీ పార్టీ నాయకులు ర్యాలీగా వెళ్లి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మండల వైసీపీ కన్వీనర్ కృష్ణారెడ్డి, వైసీపీ జిల్లా నాయకుడు బందేనావాజ్ మట్లాడుతూ పార్టీ ఆవి ర్భావ దినోత్సం, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగి పలు అభి వృద్ధి పనులను గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, భాస్కరెడ్డి, ఇమ్రాన్బాష, ఉరుకుందరెడ్డి, ఉల్చాల రంగన్ననాయుడు, చికెన్ రాజా, కల్లపారిరఘు, ఖాజాబంద, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో గురువారం వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని ఆదేశాల మేరకు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైకాపా కార్యాలయంలో వైకాపా జెండా ఎగురవేసి, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, డాక్టర్ శీలం సురేంద్ర నాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి, వైకాపా నాయకులు శివ నాగిరెడ్డి, గంగుల రామిరెడ్డి, రమేష్, భాస్కర్ రెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, దామోదర్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండలంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యాక్షులు కాట్‌మాన్ సుభాష్ కృష్ణగిరి గ్రామ అధ్యక్షులు జయరామిరెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ పార్టీ స్థాపించి నేటికి అ5 ఏళ్లు గడిచిందని తెలిపారు. నేడు 16వ వసంతంలోకి అడుగుపెడుతున్నందున హర్షం వ్యక్తం చే శారు. అలాగే ఎన్నో వడిదుడుకులను ఎదురుకుంటూ అహర్నిశతలు పార్టీ కోసం శ్రమిస్తున్న నాయకులను,కార్యకర్తలను అభినందించారు. అంతకు ముందుగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామళ్ళకోట హుస్సేన్ సాహెబ్,జి.తురుపాల్ యాదవ్,ఏ.చిన్నయ్య యాదవ్,వడ్డె సత్యం,బాల మద్దిలేటి,బోయశేఖర్ ఇంకా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ క్లస్టర్ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో జరిగిన క్లస్టర్ ఇంచార్జి శిక్షణ తరగతుల్లో స్థానిక టిడిపి నాయకులు గురువారం హాజరయ్యారు. శిక్షణ తరగతుల్లో మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, పార్టీ నేతలు వర్ల రామయ్య, టీడీ జనార్ధన్, షేక్ ఫర్జానాలను వారు కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ లు ధర్మపురం గోపాల్, బోయ రాఘవేంద్ర,కురువ.నాగరాజు, కమ్మ. హనుమంతు, తిమ్మారెడ్డి, రంగస్వామి నాయుడు, నాయక్ నజీర్ సాహెబ్ ,బండా నరసప్ప, దాదాసాహెబ్, బోయ ఉరుకుంద హాజరయ్యారు.

## ఉపయోగంలో లేని సచివాలయం



నిరుపయోగం ఉన్న సచివాలయం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** లక్ష్మీపురం పంచాయతీలో గతంలో వైసిపి ప్రభుత్వం కొత్తగా నిర్మించిన సచివాలయం (పంచాయతీ) కార్యాలయం నేటికీ ఉపయోగంలో లేదు. ప్రస్తుతం పని చేసే ఉద్యోగులు పాత కార్యాలయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే కొత్త కార్యాలయాన్ని ప్రజలకు, ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రజలు, ఉద్యోగులు కోరుతున్నారు. గత ప్రభుత్వంలో 9మంది స్టాఫ్ ఉండేవారని, ప్రస్తుతం సిబ్బంది కొరత ఉందని ఉద్యోగులు వాపోతున్నారు. ప్రభుత్వం సిబ్బంది కొరతను తీర్చాలని కోరుతున్నారు. కల్లూరు మండలం పెద్ద మండలమని కావున సిబ్బందిని నియమించాలన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

-ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ జె. కళ్యాణ్ కుమార్ రెడ్డి

-ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతోచదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ జె. కళ్యాణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఉన్న పాఠశాల ఆవరణలో గురువా రం పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

**పట్టుదలతో పదిలో రాణించాలి:** ఈ సందర్భంగా కళ్యాణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలక దశ పదో తరగతి అని, రాబోయే పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.



**ఉత్సాహంగా వీడ్కోలు:** అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తోటి విద్యార్థులతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుంటూ పదో తరగతి విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి విజేతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు అండగా బి.సి ఇందిరమ్మ

– సొంత నిధులతో ప్రతినెల రూ. 3వేల పెన్షన్

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు అండగా నిలుస్తూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మానవతా ధృక్పథంతో సొంత నిధుల ద్వారా నియోజకవర్గంలోని 6మందికి ప్రతి నెల 3వేల రూపాయల చొప్పున ఫింఛన్‌ను అందజేస్తున్నారు. బనగానపల్లె మండలం కైప గ్రామానికి చెందిన నలుగురు అనారోగ్య బాధితులకు ప్రతి నెల ఫించన్ అందించగా సంకలాపురం మరియు చెరువుపల్లె గ్రామాలకు చెందిన ఒక్కొక్కరికి 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. లబ్దిదారుల కుటుంబ సభ్యులు బి.సి ఇందిరమ్మ సేవా భావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలను తెలిపారు.



బాధితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న బి.సి ఇందిరమ్మ

## దొంగే - దొంగా దొంగ అన్నట్లుగా ఉంది ఎమ్మెల్యే తీరు

- ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి తీవ్ర విమర్శలు
- అసెంబ్లీ జీరో అవర్‌లో ఉత్త మాటలు మాట్లాడినంత మాత్రాన అభివృద్ధి కాదు
- రెండేళ్లలో ఆదోనికి ఏం అభివృద్ధి చేశావో ప్రజలకు చెప్పాలి
- వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవంలో వ్యాఖ్యలు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆదోనిలో జరుగుతున్న వివిధ అక్రమాలు, అవినీతి వ్యవహారాలపై తీవ్ర స్థాయిలో స్పందిస్తూ ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిపై మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. దొంగే – దొంగా దొంగ అన్నట్లుగా ప్రస్తుతం ఆదోని ఎమ్మెల్యే వ్యవహారం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర వైసీపీ పార్టీ ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ, అనేక పోరాటాలు చేసి విజయాలను సాధించిందన్నారు. ముఖ్యంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ ప్రజల హృదయాల్లో బలమైన స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో తప్పుడు ప్రచారాలు చేసి, దొంగ ఈవీఎంల సహాయంతో అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ జీరో అవర్‌లో ఉత్త మాటలు మాట్లాడటం వల్ల అభివృద్ధి జరగదని ఎమ్మెల్యేను ఎద్దేవ చేశారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో తాను అసెంబ్లీలో ప్రసంగించకపోయినా, ఆదోనిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించానని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మెడికల్ కాలేజ్, బైపాస్ రోడ్డు, వంద పడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కాలేజీలు, జగనన్న ఇళ్ళు, టిడ్కో ఇళ్లు, సీసీ రోడ్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నేను ఎక్కడికీ పారిపోలేదు. గత రెండేళ్లుగా ఆదోనిలోనే ఉన్నాను. నేను కబ్జాలకు పాల్పడినట్టు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా అని ఎమ్మెల్యేకు సాయిప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. ఆదోనిలో అభివృద్ధి అంటే ప్రజలు సాయిప్రసాద్ రెడ్డి పేరే చెప్పాల్సి వస్తుందని ఆయన అన్నారు. తనపై అవినీతి, భూ కబ్జాల ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి దమ్ము ధైర్యం ఉంటే వాటిని నిరూపించాలని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన పార్థసారథి అసెంబ్లీలో ఎన్నోసార్లు ప్రసంగించినప్పటికీ ఆదోనికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో, ఏ అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ భూముల్లో రోడ్లు వేయించడం, అక్రమంగా జెండాలు పాతడం, ఆధార్ కార్డులు మార్పించి ప్లాట్లు రిజిస్టర్ చేయించడం, బతికుండగానే చనిపోయినట్టు డెత్ సర్టిఫికెట్లు తయారు చేయించడం, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి మామూళ్ళు వసూలు చేయడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ పార్టీ కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ తరఫున తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సాయిప్రసాద్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దేవా, మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, నాయకులు జీవన్, తబ్బరాజ్ ఇర్ఫాన్, అశోక్, తాయన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

## కార్మికుల ప్రాణాలతో విద్యుత్ కాంట్రాక్టర్ చెలగాటం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** రోజు కూలీ చేస్తేగాని కడుపు నిండని కార్మికుల ప్రాణాలతో విద్యుత్ కాంట్రాక్టర్ చెలగాటమాడుతున్న ఘటన సి.బెళగల్ మండలంలో చోటుచేసుకొంది. సి.బెళగల్ మండలంలో విద్యుత్ పనులచేసే సమయంలో కార్మికులకు ఏలాంటి భద్రత నియమాలు పాటించడంలేదు. మండలంలో గడచిన సంవత్సర కాలం నుండి విద్యుత్ ప్రమాదాలు సంబవించిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు వున్నాయి. నిన్నటికి నిన్న పోలకల్ జాతర లో విద్యుత్ సిబ్బంది సైత్యం విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తృటిలో ప్రాణ ప్రాయం నుండి బయట పడిన ఘటన మరువక ముందే విద్యుత్ అధికారులు జరిగిన ప్రమాదలనుండి ఏమి నేర్చుకొన్నారో అర్ధం కావడం లేదు. మండలంలో విద్యుత్ మారమ్మత్తుల సమయంలో గాని, నూతన విద్యుత్ స్థంబాల ఏర్పటు చేయడంలో గాని, విద్యుత్ తీగలు లాగడం, కనెక్షన్ ఇవ్వడం వంటి పనులు చేసే సమయంలో కాంట్రాక్టర్ భద్రత నియమాలు తలకు టోపీ, చేతులకు గ్లౌస్, ముడ్డికి బెల్టు, శరీరానికి జాకెట్ వంటి భద్రత పని ముట్లు లేకుండా కార్మికులతో పని చేయిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్ రమేష్ పై మరియు ఇంతటి నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్ రమేష్ పై పలుమార్లు మండల విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోక పోగా కనీసం పర్యవేక్షణ చేయని మండల విద్యుత్ అధికారులపై జిల్లా విద్యుత్ అధికారులు చర్యలకు ఆదేశించి కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తులకు సేవలు అందించడం పుణ్యం



నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ : శ్రీశైలం మహాక్షేత్రానికి పాదయాత్రగా వెళ్తున్న కన్నడ భక్తులకు సేవా భావం తో అల్పాహారం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు అన్నారు. గురువారం నందికొట్కూరు కు చేరుకుంటున్న శ్రీశైలం కన్నడ పాద యాత్రికులకు ఉదయం అల్పాహారం అందించిన అనంతరం మజ్జిగ పంపిణీ చేసి వారి అలసటను తీర్చారు. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ, శ్రీశైలం యాత్రలో నడకన వెళ్తున్న భక్తులకు అల్పాహారం, మజ్జిగ వంటి సేవలు అందించడం ఎంతో పుణ్యకార్యమన్నారు.

## భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ



**చాగలమర్రి, మేజర్ న్యూస్** : చాగలమర్రి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశా లలో పది విద్యార్థులు గురువారం వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. వేద పం డి తుల ఆధ్వర్యం లో సరస్వతి దేవికి ప్రత్యే క పూ జలు చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం జీవయ్య, సీని యర్ ఉపాధ్యాయులు ఐడికే శాస్త్రి, పీడీ ఆశాజ్యోతి,శ్రీనాథ్‌రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

పాములపాడు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ఎస్,ఓ రాజ్యలక్ష్మి తెలిపారు. ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో చేరేందుకు ఈ నెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, దాని జిరాక్స్ ప్రతులను పాములపాడులోని కేజీబీవీ పాఠశాలలో అందజేయాలని సూచించారు. ఆరవ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపీసీ)లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మధ్య లో చదువు మానేసిన పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలు లేదా తల్లి లేదా తండ్రి లేని విద్యార్థు లకు ప్రవేశాల్లో ప్రాధాన్యత కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఈద్ కిట్ల పంపిణీ



నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ : నంద్యాల పట్టణంలోని నబీ నగర్ రాయల్ పబ్లిక్ స్కూల్‌లో గురువారం ఈద్ కిట్ల పంపిణీ చేశారు. పాఠశాల అధ్యక్షులు ఖాజా హుసేన్, పాఠశాల డైరెక్టర్ డా. యాకోబ్, కరస్పాండెంట్ ఇసాక్‌వలి ఆధ్వ ర్యంలో ఈద్ కిట్లను ముఖ్య అతిథిగా హాజ రైన జమాతుల్ ఉలిమా వలి ఆయుష్మా ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు అబ్దుల్ హాజీ హజరత్, కరస్పాండెంట్ హుసేన్‌లు పంపిణీ చేశారు. యాకోబ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారందరూ సంపాదనలో 2.5 శా తం జకాత్ రూపంలో తీసి నిరుపేదలకు తోడ్పాటునందించాలన్నారు. 14 సంవత్సరాల నుంచి రంజాన్ తోఫాను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సాయివాణి పాఠశాల కరస్పాం డెంట్ హుసేన్ బాష,రాయల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుసేన్ బాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏకోడూరులో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ : వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం మండల పరిధిలోని ఏ కోడూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరా లు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 16వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని, అధికారంలో ఉన్నా లేకపోయినా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలబడుతుందని ఆయన తెలిపారు. వైస్ ఎంపిపి రాగాల రమణ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలతోపాటు నేరుగా ప్రజల ఖాతాల్లోకి డబ్బులను జమ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్‌రెడ్డి, నొస్సం సుబ్రమణ్యం రెడ్డి, బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, తమ్మిరెడ్డి వెంకటరమణ, తలారీ శ్రీనివాసులు, నాగమయ్య, చింతమాను బాల స్వామి, కుళాయి స్వామి, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చేసిన పనులు ప్రజల్లో స్థిరంగా నిలిచాయి

జూపాడుబంగ్లా , మేజర్‌న్యూస్ : జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని సంతమార్కెట్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం ఎదుట వైఎస్సార్‌సీపీ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైఎస్సా ర్‌సీపీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించు కొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగ న్మోహన్‌రెడ్డి చేసిన పనులు ప్రజల హృదయాల్లో స్థిరంగా నిలిచాయని, కష్టకాలంలో ప్రజలకు అండగా ఉన్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డియేనన్నారు. ఆయన చేసిన అభివృద్ధి పనులే ఆయనను మరల ముఖ్యమంత్రిని చేస్తాయ న్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వైవి రమణ, జిల్లా అధికార ప్రతినిధి నాగార్జునరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దినేష్, శ్రీనివాసరెడ్డి, ఆనంద్, హర్షవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, పరిగె సుంకన్న, చిన్న మల్లయ్య, హుసేనయ్య, రాఘవేంద్ర, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కోసమే వైసీపీ ప్రస్థానం

◆ ఇసాక్‌బాష, పిపినాగిరెడ్డి



**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** ప్రజల సంక్షే మం కోసమే దివంగత వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని స్థాపిం చారని ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, వైఎస్సార్‌సీపీ కేంద్ర పాలక మండలి సభ్యులు పిపినాగిరెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నంద్యాలలో ఘనంగా నిర్వహిచారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో శిల్పా స్వగృ హంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడు తూ రాష్ట్రంలో కులమతాలకు, వర్గాలకు, ధని క, పేద అనే బేధం లేకుండా ప్రజల సంక్షేమ మే ఊపిరిగా కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఓదార్పు యాత్ర నుంచి వేసిన అడుగులు ప్రజల సంక్షస్త్రమం దిశగా పోరాటాలు చేస్తుం దన్నారు ఎన్నో కష్టాల నుంచి కోట్లాది మంది ఆశయాల సాధనకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందన్నారు. ప్రధానం గా పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కొని నవరత్రాలాంటి పథకాలను అమలు చేసిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి తన పాలన లో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నా రు. మడమ తిప్పని పంతం అడుగు తప్పని గమ్యం వైపు పోరాటాలు చేస్తున్నా పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించాల ని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీనివాస సెంటర్, వైఎస్సార్ సర్కిల్, సాయిబాబానగర్ లల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో రామలింగారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, దాల్మీల్ అమీర్, గంగిశెట్టి శ్రీధర్, తిమ్మారెడ్డి, శశికళా రెడ్డి, అమృతరాజ్, రామసుబ్బయ్య, బాష, శివనాగిరెడ్డి, కారు రవికుమార్, రసూల్ ఆజాద్, టివిరమణ, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జిలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రణాళికలతో కూడిన విద్య అవసరం

◆ కేశవరెడ్డి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇచ్చిన బాలలత



కార్యక్రమంలో మాట్లాడుతున్న కేశవరెడ్డి

కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్: కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు బాల లత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో బాలలత మాట్లాడుతూ కలలు కంటే విజయాన్ని సాధిస్తారు. కానీ ఆ కలలను సాకారం చేసుకోవడం కోసం కష్టపడితే చరిత్రనే సృష్టిస్తారని అలాంటి వాళ్లే ప్రపంచ విజేతలుగా నిలుస్తారన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి ఈ పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి లేకుండా ఒక పథకం ప్రకారం చదువుతూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి స్టేట్ ర్యాంకులు సాధించా లన్నారు. అందుకు తన వంతు సహకారం అందిస్తానన్నా రు. అనంత రం కేశవరెడ్డి విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యన్. కేశవరెడ్డి మాట్లాడుతూ బాలలత ఎన్నో శ్రమలను ఓర్చి సివిల్స్ సాధించి ఆ తర్వాత ఎంతోమంది ఐఏఎస్ లను తయారు చేయాలన్న సంకల్పంతో విలువలతో కూడిన ఐఏఎస్ అకాడమీ స్థాపించి ఒక గొప్ప ఆదర్శ మహిళగా నిలిచారన్నారు. నా జీవితంలో కూడా అనేక కష్టాలను ఎదుర్కొని సమాజానికి దేశానికి సేవ చేయాలనే సంకల్పంతో ఈ కేశవరెడ్డి విద్యాసంస్థలను స్థాపించి విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించి ఎంతోమంది డాక్టర్లను,ఇంజనీర్లను, ఐఏఎస్, ఐపీఎస్, జడ్జిలను తయారు చేశానన్నాడు. ఈ క్రమంలోనే 10వ తరగతి విద్యా ర్థులు ఏదైనా సాధించగలమన్న నమ్మకంతో పరీక్షలు రాసి స్టేట్ ర్యాం కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గొప్ప కీర్తిని తీసుకురావాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ధనిక్ భారత్ సిబ్బంది తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

ఓర్వకల్లు మేజర్ న్యూస్: ఓర్వకల్లులో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివంగత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాలను చూసి వాటిని తీర్చేందుకు ఏర్పడిన ప్రజల పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగనాథ్ గౌడ్, పాణ్యం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు విజయభాస్కర్, రమేష్, శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగతిరుపాలు, గోపా రమణారెడ్డి, సర్పంచ్ మదన్ మోహన్, ఉస్మాన్ భాష, కృష్ణ రెడ్డి, అనిల్, అబ్రహం, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో తాగునీటి ఎద్దడి


మరమ్మతులకు గురైన ప్లాంట్


ట్యాంకర్ నీటిని తెచ్చుకుంటున్న దృశ్యం

చాగలమర్రి, మేజర్‌న్యూస్ :మండల కేంద్రమై న చాగలమర్రిలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి ఎద్దడి తీవ్రతరంగా ఉన్న సంబంధిత శాఖ ఉన్నతా ధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థునులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గురువారం త్రాగేందుకు నీరు లేక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థును తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరి స్థితి ఏర్పడింది. కస్తూర్బా గురుకుల హాస్టల్లో ఉన్నటువంటి విద్యుత్ మోటారు కాలిపోవ డంతో, ఉన్న శుద్ధజల యంత్రాలకు నీరు సరఫరా కాకపోవడం వల్ల ఆందోళన చెందా ల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి ఎద్దడి సంభవి స్తున్న సంబంధిత అధికారులు తూతూ మంత్రంగానే వ్యవహరించి వెళుతున్నారని విమర్శలు ఉన్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

సూర్య www.suryaa.com
శుక్రవారం | 13 మార్చి 2026

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం


సంబరాలు చేసుకుంటున్న వైసీపీ నాయకులు

**దేవనకొండ మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురువారం దేవనకొండ వైయస్సార్ పార్టీ పార్టీ కార్యాలయం నందు కన్వీనర్, జడ్పీటిసి సభ్యులు కిట్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలతో వెళుతూ బస్టాండ్‌లోని స్థానిక వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపాడన్నారు. పేదలకు కావాల్సిన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచాడన్నారు. రానున్న ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రి ఖావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఆనంద్,ప్రభాకర్ రెడ్డి, హంపిరెడ్డి, లుముంబా, వానుమంతు రెడ్డి, సత్యరాజ్, కొత్తపేట బాబు,జొన్నల అంజి,గిత్త పరమేశ్,తలారి రంగన్న,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ కళాశాలలో పరిశోధన కేంద్రం


జి.హేమంత్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం, చిత్రంలో ఛైర్మెన్ డా.జి.రామక్రిష్ణారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** రామకృష్ణ కళాశాలలో అత్యాధునిక పరిశోధన కేంద్రం అందుబాటులో ఉందని కళాశాల ఛైర్మెన్ డా.రామక్రిష్ణారెడ్డి అన్నారు. అధ్యాపకులు సద్వినియో గం చేసుకోవాలని పిలుపుని చ్చారు. రామకృష్ణ కళాశాల డైరెక్టర్ జి.హేమంత్‌రెడ్డి పిహెచ్‌డి పట్టాను పొందిన నేపథ్యంలో గురువారం కళాశాలలో అభినందన సమావేశా న్ని నిర్వహించారు. సమావేశానికి కళాశాల ఛైర్మె న్‌తో పాటు విద్యాసంస్థల సెక్రటరీ విజయకుమారి, ప్రిన్సిపల్ సుబ్బయ్య, డీన్ ఆఫ్ అకాడమిక్స్ ఎ.ఎస్.ప్రగతిరెడ్డిలు హాజరయ్యారు. బోధన, బోధనేతన సిబ్బంది హేమంత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ మందుగా తనకు పిహెచ్‌డి పట్టా పొందేందుకు సహకరించిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలిపారు. డా.జి.రామక్రిష్ణారెడ్డి, ప్రగతిరెడ్డి, కంప్యూటర్ సైన్స్ హెచ్‌ఓడి యు.వి.ఎస్.ుమార్, ప్రిన్సిపల్ సుబ్బయ్య, అధ్యాపకులు వెంకటరావు, డా.లలిత సరస్వతి, రత్నరామిరెడ్డి, తదితరలు మాట్లాడారు.

## ఎల్లార్తిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ చలివేంద్రం


చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో గురవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ చలివేంద్రాన్ని యువకులు ఏర్పాటు చేశారు.వేసవికాలం కావడంతో మండుతున్న ఎండలకు చలివేంద్రం ద్వార ప్రజలకు దాహార్తి తీర్చారు. సవాధృక్పదంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ ప్రజలే కాకుండా ఎల్లార్తి తాతల దర్శనార్థం కోసం వచ్చేభక్తులు కూడా చలివేంద్రానికి వచ్చి చల్లని మంచినీటితో దాహార్తిని తీర్చుకోవాలని యువకులు కోరారు.

## ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన గోవిందగౌడ్


భోజనం వడ్డిస్తున్న ఈడిగ గోవిందగౌడ్

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** పవిత్ర రంజాన్ మాసంలో రోజాలో ఉన్న ముస్లీం కులస్తులకు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈడిగ గోవిందగౌడ్,తనయులు యువనాయకులు ఈడిగ రాజేంద్రగౌడ్ భువనేశ్వర్‌గౌడ్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.స్థానిక రాజానగర్ కాలనిలో ఉన్న నూరానీ జామీయ మసీదులో దైవ ప్రార్థన చేసి ఇఫ్తార్ విందులో ప్రారంభించి కులస్తులకు భోజనం వడ్డించారు.20 ఏళ్ళుగా నిరంతరంగా సేవాధృక్పదంతో గోవిందగౌడ్ సాంప్రాదాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కాలని వాసులు అన్నారు.ఆదే బాటలో ఈసారీ కూడా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి దాతృత్యాన్ని చాటుకున్నారన్నారు.ముస్లీం సోదరులు ఐక్యతతో నిర్వహించే రంజాను మాసం ఎంతో పవిత్రమైనదని పండుగను అందరు కలిసికట్టుగా ఘనంగా జరుపుకోవాలని గోవిందగౌడ్ కులస్తులకు చెప్పారు.కార్యక్రమంలో ముస్లీం కులస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం


వైస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూమాలలు వేస్తున్న నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుందలో వైఎస్సార్సీపీ అవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దివగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గిరి,మండల కన్వీనర్ సఫివుల్లా మాట్లాడుతు రైతుల పక్షాన నిలబడింది వైఎస్సార్సీపీ పార్టీ అని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఏ ఒక్క సంక్షేమ పథకాలు కూడా సరిగా అమూలు కాలేదని విమర్శించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధిలు,పార్టీ కార్యకర్తలు,బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

### సమృద్ధిగా కృష్ణా, తుంగభద్ర జలాలు...

# సాగునీటి కోసం అన్నదాత ఎదురు చూపులు

- ◆ పంట కాల్వలు నిర్మిస్తే వచ్చే ఎడాదికి 5లక్షల ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరు
- ◆ రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** కృష్ణా-తుంగభద్ర జలాలు సమృద్ధిగా ఉన్నా ఆయా ఆయకట్టు అన్నదాతలు సాగునీటి కోసం ఎదురుచూపులు చూస్తున్నారని రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. పంట కాల్వలు నిర్మిస్తే వచ్చే ఎడాదికి 5లక్షల ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరు సాధ్యమవుతుందన్నారు. సమితి కార్యాలయంలో గురువారం రాయలసీమ ప్రాజెక్టుల పట్ల పాలకుల నిర్లక్ష్యంపై తెలుసుకో నాయకా...ఏది ముందో ఎరగరా..? అంటూ పాలకులను ప్రశ్నిస్తూ సందేశాత్మక గీతాన్ని సమితి కోశాధికారి చెరుకూరి వెంకటేశ్వరనాయుడు విడుదల చేశారు. బొజ్జ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టులపై ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారానికి క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు పొంతలేదన్నారు. కృష్ణానదిలో నీళ్లున్నా, ప్రాజెక్టులు పూర్తయ్యాయని ప్రకటనలు ఇస్తున్నా, పొలాల దాకా నీరు చేరకపోవడానికి ప్రధానంగా కాలువలు అన్నారు. కాలువల నిర్మాణం పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం ఇందుకు కారణమన్నారు. గోదావరి, బనచర్ల అనుసంధానం అంటూ కోటలు దాటే మాటలు చెబుతున్న పాలకులు, కనీసం గొంతెండిపోతున్న ప్రజలకు త్రాగునీరు అందించలేకపోతున్నారన్నారు. ఉట్టి ఎక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కినట్లు ప్రభుత్వ ప్రకటనలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. తడారిన గొంతులు, ఎండిన పంట పొలాలు సీమ విషాదానికి నిదర్శనమన్నారు. త్రాగునీటి కోసం మహిళలు పడుతున్నన మానసిక వేదనను ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి చూడాలన్నారు. జలసంరక్షణ చేస్తే రాయలసీమకు వెలుగు అన్నారు. పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా కాలువల నిర్మాణం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించి ప్రజల ఆక్షాంక్షలను నెరవేర్చాలన్నారు. అప్పుడే నిజమైన పాలన అనిపించుకుంటుందన్నారు. సీమ ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పెండింగ్‌లో ఉన్న పంట కాలువల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సీమ గుండెల్లో ఆశలు నింపేలా నిజమైన జలకళ తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో యర్రం శంకర్‌రెడ్డి, ఎరువ రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, కృష్ణమోహన్‌రెడ్డి, జానోజాగో మహబూబ్‌బాష, నిట్టూరు సుధాకర్‌రావు, రాఘవేంద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి....

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** తమకు వారసత్వంగా సంక్రమించిన భూమిని ఆన్‌లైన్ నందు నమోదు చేసి న్యాయం చేయాలని మండల పరిధిలోని సీసంగుంతల గ్రామానికి చెందిన ఆలా మధుసూదన్ డోన్ తహశిల్దార్ రవికుమార్‌ను విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు గురువారం తహశిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలా మధుసూదన్ మాట్లాడుతూ తమ అనుభవంలో ఉన్న సుమారు 13 సెంట్ల భూమిని ఇతరులు ధౌర్జన్యంగా ఆక్రమించుకొని అక్రమంగా ఆన్‌లైన్ నందు వారి పేరు మీద నమోదు చేసుకున్నారని, కావున తిరిగి తమ భూమిని తమ పేరుపై ఆన్‌లైన్ నందు నమోదు చేయాలని కోరారు. భూ రికార్డులను పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామని తహశిల్దార్ తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

## ప్యాపిలిలో వైయస్ఆర్‌సిపి దినోత్సవ వేడుకలు


వైయస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** దివంగత నేత డాక్టర్ వైయస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయసాధన కోసం వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్ సిపిని స్థాపించారని మండల వైకాపా నాయకులు మెట్టు వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, బొర్రా మల్లికార్జునరెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డిలు అన్నారు. ఈ సందర్భం గా గురువారం స్థానిక పార్టీ కార్యాలయం నందు వైయస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, పోతుదొడ్డి వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, బొర్రా మల్లికార్జునరెడ్డి, భూశెట్టి చిన్నసుంకయ్య, బోరెడ్డి రాము, మస్తాన్‌ఖాన్, బోరెడ్డి రఘు, కొండయ్య, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పిక్కిలి పాండు, పిఆర్.పల్లె ప్రేమ్‌సాగర్‌రెడ్డి, రామ్మూర్తి, జయరామయ్య, రంగనాయకులు, బంగి నాగరాజు, నిజముద్దీన్, జాకీర్, మద్దిలేటి, రంగయ్య, రామానాయుడు, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిఐటియు ఆధ్వర్యంలో

## సంతకాల సేకరణ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టినట్లు సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ఏ.చిన్నరహిమాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సంతకాల సేకరణకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే గురువారం మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో సంతకాల సేకరణను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు షేక్ హుస్సేన్, సిఐటియు నాయకులు పద్మశాలి శ్రీనివాసులు, వడ్డె శ్రీనివాసులు, ఆర్.మధు, రాశిపోగుల శివప్రతాప్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు అన్ని రంగాల్లో

# ఉన్నత స్థాయికి చేరుకోవాలి



మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని చైర్ పర్సన్ మాబున్ని సా అన్నారు. మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారన్నారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని మహిళా సిబ్బందిని సన్మానించారు. చైర్మెన్ మాట్లాడుతూ మహిళలు కుటుంబాన్ని చక్కదిద్దుకొని పిల్లలకు, భర్తకు అన్ని సౌకర్యాలు కల్పించి పని చేస్తున్న సిబ్బందిని అభినందించారు. ప్రతి రంగంలో మహిళలు ఒక శక్తిగా రాణించడం గర్వించదగ్గ విషయమన్నారు. మహిళలు ఓర్పు, సహనంతో ముందుకు సాగాలన్నారు. కమిషనర్ శేషన్న మాట్లాడుతూ దేశంలో మహిళలే ఉన్నత పదవుల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. సమాజంలో గౌరవాన్ని తగ్గించుకోకుండా విశ్వాసం పెంచుకోవాలన్నారు. మహిళల సేవలు వెలకట్టలేనివన్నారు. రాజకీయంగా ప్రభుత్వాలు మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాయన్నారు. రాజకీయాల్లో మహిళలు రాణిస్తున్నారని ఇందుకు చైర్మెన్ ఉదాహరణ అన్నారు. దేశంలో ప్రథమ పౌరురాలు, ఆర్థిక మంత్రి, హోం మంత్రి, జిల్లా కలెక్టర్, మున్సిపల్‌చైర్మెన్ అందరూ మహిళలే అని గుర్తు చేశారు. రెగ్యులర్ సిబ్బందికి అందించే దుస్తులు, సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనెలు ఎక్కడా ఇవ్వరని, నంద్యాలలో అందరిని సమానంగా చూసే ఉద్దేశ్యంతో బడ్జెట్ కేటాయించి వస్తువులను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి మురళీధర్, లక్ష్మీ నారాయణ, శివ ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మెన్ పాంషావలి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు టీకాలు వేయించండి



టీకా వేస్తున్న దృశ్యం

**గడివేముల, మేజర్‌న్యూస్:** గర్భాశయ ముఖద్వార (సర్వికల్) క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సిన్ ఉత్తమ మార్గం అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్న మదిలేటి అన్నారు. గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 14 సంవత్సరాలు నిండిన బాలికలకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్న మద్దిలేటి మాట్లాడుతూ మహిళలు రకరకాల క్యాన్సర్ల బారిన పడుతున్నారు. వీటిలో ప్రధానంగా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్(సర్వైకల్) వారిని కబళిస్తోందనీ, ఇప్పటికే ప్రభుత్వం ఆరోగ్య మహి ళ కార్యక్రమం ద్వారా మహిళల్లో క్యాన్సర్లపై అవగాహన కల్పించడం, ప్రతినెల పరీక్షలు చేయడం, అనుమానిత కేసులను గుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టడం వంటి కార్యక్రమాలు కొనసాగిస్తోందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి



భూమి పూజ చేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతూ గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని టీడీపీ నాయకుడు విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం ఓర్వకల్లు మండలంలోని నన్నూరు గ్రామం లో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి టీడీపీ నాయకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో పాణ్యం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తలారి విజయుడు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీపతి బుజ్జప్ప, మైనార్టీ నాయకులు కాజ మీయ్య,సర్కార్ , శంషుద్దీన్, కటిక హసన్, కానాల రాంభూపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, ఎల్ఐసీ మద్దయ్య, వడ్ల భాష, ఉస్మాన్ భాష, వార్డు సభ్యుడు మొగల్ సర్దార్ బేగ్, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఆరాధన మహోత్సవాలు



ఆధ్యాత్మిక ఉపనాస్యాలు చేస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని శివరామానందశ్రమంలో సద్గురు శంకరానంద స్వాముల 56 ర ఆరాధన ఉత్స వాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్బంగా దీపారాధన,కలశ స్థాప న పూజ, శ్రీ యోగశ్వరానందగిరి స్వామీ,శ్రీ స్వప్రకాశానంద స్వాముల చే గీతా పారాయణం, హోమాలను అత్యంత భక్తిశ్రద్దలతో చేసారు. అలాగే ఆధ్యాత్మిక ఉపనాస్యాలు,భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆరాధన ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసారు. అనం తరం భక్తులకు ఆశ్రమం కమిటీ సభ్యులు తీర్థ,ప్రసాదాలను అందజేసారు. కార్యక్రమంలో శ్రీ వీరానంద స్వామీ, రామానందగిరిస్వామీ,రామకృష్ణానందగిరి స్వామీ,కృష్ణానంద మాతాజీ,కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మొల్ల జయంతిని జయప్రదం చేయండి



ఏపి రాష్ట్ర శాలివాహన కార్పోరేషన్ డైరెక్టర్ కుమ్మరి సుధాకర్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** అన్ని జిల్లా కేంద్రాలలో, నియోజకవర్గాలలో, మండల కేంద్రాలలో ఆత్కూరి మొల్లమాంబ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన కార్పోరేషన్ డైరెక్టర్ కుమ్మరి సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 13వ తేది శ్రీశ్రీ ఆత్కూరి మొల్లమాంబ జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్‌లకు ఆదేశించడమైనదని, రాష్ట్రంలోని కుమ్మరులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కుమ్మరుల ఐక్యతను చాటుతూ అధికారులను సమన్వయం చేసుకొని ఘనంగా చేయాలని కోరారు.

## రాష్ట్ర ఆదాయంపై ముఖ్యమంత్రి సమీక్ష


**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సచివాలయంలో గత రెండు రోజులుగా జరుగుతున్న కలెక్టర్ల సమీక్ష సమావేశంలో గురువారం రాష్ట్ర ఆదాయ ఆర్జనపై ముఖ్యమంత్రి సమీక్షించారని కలెక్టర్ గణియా రాజకుమారి తెలిపారు. ముందుగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పన్నులు ఎగవేతలు లేకుండా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారన్నారు. ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్ అభివృద్ధి జరిగితే ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తుందని తెలిపారన్నారు. ప్రతి రంగంలోనూ వృద్ధి సాధించడం ద్వారా జిఎస్‌డిపి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారన్నారు. కొందరు కాంట్రాక్టర్లు తమ కార్యాలయాలను వేరే రాష్ట్రాల్లో పెట్టుకున్నారని, పనులు మాత్రం మన రాష్ట్రంలో చేస్తున్నారన్నారు. టెండర్లు, వర్క్ ఆర్డర్లతో కాంట్రాక్టర్ల నుంచి ఆదాయం రావడం లేదని గుర్తు చేశారు. జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర ప్రాజెక్టుల పనుల్లో కాంట్రాక్టర్లు చెల్లించే పన్నులు మన రాష్ట్రంలో చెల్లించేలా చూడాలని ఆదేశించారు. పన్ను వసూళ్ళ విషయంలో అనవసరపు వేదింపులు వద్దని చెప్పారన్నారు. పన్ను ఎగవేతలు లేకుండా తప్పించుకోవడానికి వీలు లేకుండాల చూడాలని ఆదేశించారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వినియోగించి పన్ను ఎగవేతకుఉ పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యమంత్రి ఆదేశాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

- 50ఏళ్ళ పింఛన్ ఎక్కడ బాబు నిలదీసిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



సంబరాలు చేసుకుంటున్న వైసీపీ శ్రేణులు



నివాళులర్పిస్తున్న కంగాటి శ్రీదేవి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** వైయస్ఆర్‌సిపి పార్టీ ఆవిర్భవించి 15 వసంతాలు పూర్తి చేసుకొని 16వ వసంతంలోకి అడుగుపెట్టడం ఎంతో సంతోషకరమైన విషయమనీ పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రం వెల్దుర్తిలోని పాతబస్టాండ్‌లో వైయస్ఆర్ విగ్రహంతో పాటు అంబేద్కర్ విగ్రహానికి మండల వైకాపా నాయకులు, కార్యకర్తల నడుమ కంగాటి శ్రీదేవమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు మండల వైయస్ఆర్‌సిపి కార్యాలయం నందు వైకాపా జెండాను కంగాటి శ్రీదేవమ్మ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి వైకాపా కార్యకర్తకు, నాయకులకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు, పేద ప్రజల తరపున ముందుండి వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నామన్నారు. 2019-2024 వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చాక మేనిఫెస్టోలో ఏమి చెప్పామో వాటిని 90శాతం నెరవేర్చిన ఘనత ఒక్క మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యపడిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కటి కూడా సరైన పథకాన్ని ప్రజలకు సంతృప్తి చెందే విధంగా అమలు చేసిన పాపాన లేదన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టుకుందని, ఆ చంద్ర గ్రహణాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారనీ, మరోసారి రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వైకాపా నేతలు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, బొమ్మన రవీంద్రనాథ రెడ్డి, సర్పంచ్ ముత్యాల శైలజ, జడ్పిటిసి సుంకన్న, నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, గట్టు ఆరీఫ్, ఎస్.పేరెముల సర్పంచ్ రాధాకృష్ణారెడ్డి, మల్లెపల్లె సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, నార్లాపురం సర్పంచ్ బి.కోటిరెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, శరభారెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, చక్రపాణిరెడ్డి, శంకర్‌రెడ్డి, ఎల్లస్వామి, డీలర్ శ్రీనివాసులు, కేశవ్, ఎన్.ఏసు, ఎన్.రాజు, ముని, ముత్యాల దేవరాజు, నరేంద్రనాయుడు, రంగన్న, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని

## లక్ష్యాన్ని సాధించాలి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని లక్ష్యాన్ని సాధించి పట్టుదలతో ముందుకు వెళ్లాలని కర్ణాటక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత,పదవి విరమణ పోందిన ప్రధానోపాధ్యాయులు గాదిలింగప్ప (కురగోడు) అన్నారు. విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగ కార్యక్రమం బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఆయన విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా మొమెంటోలను, పుస్తాకాలను అందించి సత్కరించారు.ఈ సారీ కూడా పదవ తరగతిలో విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబీర్‌సాబ్, ఉపాధ్యాయులు శాంతవీరమూర్తి, దోడ్డబసప్ప, మంజుల, చాముండి, కళాశాల లెక్చర ర్ చన్నబసప్ప,రిటైర్డు ప్రధానోపాధ్యాయులు రమేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావదినోత్సవం




సాతనూరులో జెండా ఆవిష్కణ చేసిన మురళీరెడ్డి

**కోసిగి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కొద్దిరోజుల్లోనే పార్టీని స్థాపించి తిరుగులేని రాజకీయ పార్టీగా ఎదిగిన పార్టీ వైకాపా పార్టీ వైకాపా జిల్లా కార్యదర్శి ఇన్‌చార్జి మురళీరెడ్డి అన్నారు. గురువారం కోసిగి మండలంలోని అన్ని గ్రామాలలో వైకాపా పార్టీ జెండా ఆవిష్కరణను చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో ఒక్కడిగా మొదలై.. ఆ ఒక్కడే ప్రస్థానమై సంచలనంగా ఎదిగిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నో ఒడుదిడుకులను ఎదుర్కొని పార్టీని స్థాపించి తండ్రి ఆశయాలను సాధించేందుకు వైకాపా పార్టీని స్థాపించారన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే వైకాపా పార్టీ ద్వారానే జరుగాలని జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంతో పనిచేశారన్నారు. పార్టీ ఆవిర్భవించి 16సంవత్సరాలు కావస్తుందన్నారు.దీనితో ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, ధరణీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువు సమాజంలో విలువను పెంచుతుంది

- ఘనంగా మోడల్ స్కూల్ వార్షికోత్సవం
- విద్యార్థులకు బహుమతులు ప్రదానం



స్థలదాతను సన్మానిస్తున్న రాఘవేంద్రరెడ్డి

**కోసిగి మేజర్ న్యూస్:** సమాజంలో ఉన్నతమై న విలువలు, గౌరవం లభించాలంటే సాధ్యమ వుతుందని మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేం ద్రరెడ్డి అన్నారు. గురువారం మోడ ల్ స్కూల్ వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ చదువులో కోసిగి వెనుకబడి ఉందన్నారు. వెనుకబడిని దానిని మొదటిస్థా నంలో ఉంచేందుకు తనవంతు కృషిచేస్తాన న్నారు. విద్యార్థులు చెడుమార్గాలకు వెళ్ళకుం డా బాగా చదివి గ్రామానికి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు.

### పాఠశాల స్థలదాతకు సన్మానం

కోసిగి సమీపంలో పాఠశాల నిర్మాణంకొరకు స్థలంను విరాళంగా ఇచ్చిన దాత పత్రాల నరసింహస్వామిని ఘనంగా సన్మానించారు. కోసిగి మోడల్ స్కూల్ మంజూరైన సమయం లో ఎలాంటి ప్రభుత్వంస్థలంలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో స్వచ్ఛందంగా పత్రా ల నరసింహస్వామి కోట్లు విలువచేసే నాలుగున్నర ఎకరాల భూమిని విరాళంగా అందజేసిన గొప్పవ్యక్తి అని రాఘవేంద్రరెడ్డి, కోసిగి నాయకులు కొనియాడారు. ఆయన త్యాగ ఫలితమే ఈరోజు ఇంతమంది పిల్లలకు విద్యాదానం, ఎన్నోరకాల ఉద్యోగాలు ఈ పాఠ శాల నుండే పొందారని కొనియాడారు. అనంతరం స్థలదాతకు పూలమాలవేసి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రామిరెడ్డి, సురేష్‌నాయుడు, వక్రాణి వెంకటే శులు, హొళగుంద కోసిగయ్య, మాణిక్యరా జు, సాతనూరు కోసిగయ్య, సొట్టయ్య, చింతలగేని నర్సరెడ్డి, పోతుల వీరారెడ్డి, సిఐ మంజునాథ్, యస్ఐ

సూర్య

శుక్రవారం | 13 మార్చి 2026

# ఏళ్ళ నీటికష్టాలకు ముగింపు

◆ వలసలలో నీటిట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని వలసల గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి కీలక చర్యలు తీసుకున్నారు. గ్రామ ప్రజలకు నిరంతరంగా త్రాగునీరు అందించేందుకు గోరుకల్లు రిజర్వాయర్ నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలో వాటర్‌ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్యాంక్ ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న నీటి సమస్యకు పరిష్కారం లభించింది. అదే విధంగా గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను కూడా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



ఎమ్మెల్యే కోట్లకు గజమాలతో కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు

# కన్నడీకులతో కళకళలాడుతున్న మహానంది క్షేత్రం



స్వామివారిని దర్శించుకుంటున్న కన్నడీకులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రం కన్నడీకులతో కళకళలాడుతుంది. గురువారం కర్నాటక, మహారాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. క్షేత్ర పరిసర ప్రాంతాలు కన్నడీకులతో సందడిగా నెలకొంది. ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని పర్వదినం ముందు నుండే శ్రీశైల మహాక్షేత్రంలో వెలసిన శ్రీభ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి వార్లను దర్శించుకొని మహానంది క్షేత్రానికి తరలి వస్తారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. ఆలయంలోని పుష్కరిణిల్లో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీకామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు.

## వాహనాల షోరూముల్లో

# ఆర్టీవో అధికారుల తనిఖీలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని వివిధ వాహనాలు విక్రయించే షోరూముల్లో వాహనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి శివారెడ్డి హెచ్చరించారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహనాల షోరూముల్లో వాహనాలు అధిక ధరలకు విక్రయించకుండా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధం కారణంగా వాహనాలు అధిక ధరలకు విక్రయించ కూడదని ముందస్తుగా అన్ని వాహనాల షో రూముల్లో అధికారులతో తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. ప్రజలు ఒక విషయాన్ని గమనించాలని ఆర్టీవో అధికారులు ప్రజలతో స్నేహ భావంతో ఉన్నారని సమస్యలు ఎదురయితే నేరుగా కలిసి సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్నారు.



షోరూమ్‌లో తనిఖీలు చేస్తున్న ఆర్టీవో

# స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

◆ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి ◆ వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఓర్వకల్లు మండలం పరిధిలో ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె, తిప్పాయ పల్లె, శకునాల గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన రిలయన్స్ బేవరేజెస్ (క్యాంప్) కోలా కంపెనీని ఆయన సందర్శించారు. ఈ సంద ర్భంగా కంపెనీ అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఎక్కువగా ఉద్యో గ అవకాశాలు కల్పించాలని యాజమాన్యాన్ని ఈ సందర్భంగా కాటసాని కోరారు. పరిశ్రమ లు స్థాపించబడిన ప్రాంతాల్లో అక్కడి యువతకు ఉపాధి కల్పించడం సంస్థల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే కంపెనీ అభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమ ద్వారా స్థానిక ప్రజలకు కలిగే ప్రయోజనాలపై కూడా కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కర్నూలుజిల్లా ఉపాధ్యక్షులు జి.కె. వెంకన్న, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, అన్నమీ వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు విజయభాస్కర్, నాయకులు బీరం శివరాం, పుల్లారెడ్డి, శివారెడ్డి, శంకరప్ప, బ్రాహ్మణపల్లి రవి, పలువురు వైసీపీ నాయకులు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.



రిలయన్స్ బేవరేజెస్ క్యాంపస్ కంపెనీ ప్రతినిధులతో చర్చిస్తున్న కాటసాని

# తగలబడి పోతున్న నల్లమల





**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది క్షేత్రం వెనుక భాగంలో ఉన్న నల్లమల అడవి తగలబడిపోతుంది. గురువారం రాత్రి మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతూ కనిపిస్తున్నాయి. భారీ ఎత్తున తగలబడిపోతున్నా ఫారెస్ట్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై ప్రజలు తమదైన శైలిలో విమర్శిస్తున్నారు. అడవుల సంరక్షణ పేరుతో అడవి మార్గాల నుంచి వెళ్ళె వాహనాల నుంచి టోల్‌గేట్ల రూపంలో రూ. లక్షలు వసూలు చేస్తున్నా అడవిని రక్షించడంలో విఫలం అవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అడవికి నిప్పు ప్రాణవాళికి ముప్పు అన్న నినాదాలు చేస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారే తప్ప అడవుల సంరక్షణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అడవిలో జీవించే వన్యప్రాణులు సైతం ఈ మంటలు ఎగిసి పడుతుండటంతో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, వన్యప్రాణుల రక్షణ ఎక్కడ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏసి రూమ్‌లకే పరిమితమయ్యే అటవీ అధికారులు వన్యప్రాణుల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అటవీ సంపద తగలబడిపోతుందని, దీని ద్వారా వర్షాలు కూ డా సకాలంలో పడవని, అడవులను రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని తెలిపారు.

### కారు ఆటో ఢీకొని

## ముగ్గురుకి తీవ్రగాయాలు



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలం లోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో కారు, ఆటో ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ఆళ్ళగడ్డ మండలం బాచేపల్లి నుంచి చాగలమర్రి వైపు వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఖాజావలి కాలు విరగగా, రహంతుల్లా, మౌలాలి తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను చికిత్స నిమిత్తం 108 లో ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు




సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు సంబంధిం చిన ఉపాధి హామీ పనులపై డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సూర్య నారాయణ సామాజిక తనిఖీలు చేపట్టారు. గ్రామాల్లో ఫిల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఆశించిన స్థాయిలో పని చేయడం తో ఆగ్రహం వ్యక్తం చేశారు. 6672 లు ఫెనాల్టీలు రీకవరి చేయాలని ఆదేశించారు. గురువారం ఈ సామాజిక తనిఖీలను చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.7.20 కోట్ల పనులు నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందులో రూ. 1.5 కోట్లు ఫారెస్ట్ వారిదేనని తెలిపారు. 15 మంది రైతులకు ఇచ్చిన మొక్కలు కొంత మేర చనిపోవడంతో తిరిగి నాటించాలన్నారు. మొత్తం 100రోజుల పని దినాలను పూర్తి చేసుకున్న కుటుంబాలు 220 ఉన్నాయన్నారు. మరో 200లు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారు ల ను ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబ శివరావు, ఏవిఓ పరమేశ్వరుడు, సోషల్ ఆడిట్ సిబ్బంది చంద్రశేఖర్, మండల ఎపిఓ మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.